RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 208 | ఆగస్టు 30 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 208 | August 30 Sunday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు 2

## ఎస్ఐఆర్ సవరణ మరో నాలుగు
# వారాలు పొడగించాలి



**హైదరాబాద్ జనసంఘర్షణ**
ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా దాదాపు 92.86 లక్షల ఓట్లను తొలగించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర పరిశీలన జరపాలని, క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల స్వీకరణ గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరుతూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆయన లేఖ రాశారు. రాబోయే రోజుల్లో ఎలాంటి తక్షణ ఎన్నికలు లేనందున, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు భద్రత కల్పించేందుకు ఈ అదనపు సమయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తున్నప్పటికీ, పరిశీలనలో అనేక లోపాలు జరుగుతున్నాయని సీఎం ఎత్తిచూపారు. కేవలం నివాసం మారారనే నెపంతో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఓట్లను తొలగించకూడదని స్పష్టం చేశారు. గ్రామసభలు, పురపాలక వార్డు సమావేశాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను కనీసం రెండుసార్లు బహిరంగంగా చదివి వినిపించాలని సూచించారు. అలాగే అధికారుల నోటీసులకు స్పందించి వివరణ ఇచ్చేందుకు ఓటర్లకు 4 వారాల గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వలస కూలీలు, రోజువారీ వేతనదారులు తమ వివరాలను పరిశీలించుకోవడానికి సరిపడా సమయం ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయి అధికారులు ఇచ్చే గుర్తింపు పత్రాలను ఆమోదించాలని స్పష్టం చేశారు. ఓటర్లు ఎక్కువగా ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను (జు=ూ) నియమించి, ఈ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ఏ ఒక్క అర్హులైన వ్యక్తి ఓటును కోల్పోకుండా చూడాలని సీఈసీని కోరారు.

## బంగాళాఖాతంలో
# అల్పపీడనం

తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే చాన్స్



**విశాఖపట్నం జనసంఘర్షణ**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడొచ్చని అంచనా వేస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో సెప్టెంబర్ 2 వరకు ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగనున్నాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలో రానున్న 24 గంటల్లో ఆకాశం మేఘావృతమై ఉండి, అక్కడక్కడా చినుకులు పడే సూచనలు ఉన్నాయి. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని అధికారుల హెచ్చరిక. రైతులు వాతావరణ సూచనలకు అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టాలని, ప్రయాణాల్లో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# మరోసారి పెరిగిన సీఎన్‌జీ ధరలు




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
దేశ రాజధాని ఢిల్లీతో పాటు దాని పరిసర ప్రాంతాల్లో సీఎన్‌జీ ధరలు మరోసారి పెరిగాయి. నగర గ్యాస్ పంపిణీ సంస్థ ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ (ఐజీఎల్) కిలో సీఎన్‌జీపై రూ.3.89 చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ తాజా పెంపుతో ఢిల్లీలో కిలో సీఎన్‌జీ ధర రూ.86.98కి చేరగా, నోయిడా, ఘాజియాబాద్‌లలో రూ.95.59, గురుగ్రామ్‌లో రూ.92.01, అలాగే మీరట్, ముజఫర్‌నగర్, షామ్లీ ప్రాంతాల్లో రూ.95.47కి పెరిగింది. మే 15 నుంచి ఇప్పటివరకు ఐదోసారి ధరలు పెరగడంతో ఆటోలు, ట్యాక్సీలు, ఇతర వాణిజ్య వాహనదారులపై తీవ్ర ఆర్థిక భారం పడటమే కాకుండా ప్రయాణ ప్రాంగణ వ్యయం పెరిగే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధి గుండా ఎల్ఎన్‌జీ రవాణాకు ఏర్పడిన అంతరాయం ఈ ధరల పెంపునకు ప్రధాన కారణమని ఐజీఎల్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో ఎల్ఎన్‌జీ ధరలు సంక్షోభానికి ముందునాటితో పోలిస్తే దాదాపు రెట్టింపు అయ్యాయని సంస్థ తెలిపింది. దీనికి తోడు రాబోయే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని యూరప్ దేశాలు సహజ వాయువు నిల్వలను భారీగా పెంచుకుంటుండటంతో సరఫరా వ్యయం గణనీయంగా పెరిగిందని, అందుకే ఈ ధరల పెంపు అనివార్యమైందని ఐజీఎల్ వివరించింది.

# మరోసారి విదేశీ పర్యటనకు మోదీ



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్ దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో మోదీ ఉజ్బెకిస్తాన్‌లో పర్యటిస్తారు. ప్రధాని మోదీకి ఇది నాలుగో ఉజ్బెకిస్తాన్ పర్యటన కావడం విశేషం. ఈ సందర్భంగా తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్యా రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు కీలక చర్చలు జరగనున్నాయి. భారత్ నిర్దేశించుకున్న 'వికసిత్ భారత్ 2047', ఉజ్బెకిస్తాన్ ప్రణాళిక 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి లక్ష్యాలపై ఇరు దేశాల నేతలు అభిప్రాయాలను పంచుకోనున్నారు. తాష్కెంట్ పర్యటనలో ప్రధాని మోదీ లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌తో

➤ మిగతా 2వ పేజిలో..

# ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్య

**విశాఖపట్నం జనసంఘర్షణ**
విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం చింతలగ్రహారం కాలనీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మల్లా వినోద్‌కుమార్ అనే వ్యక్తి తన భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలకు మొదట విషం ఇచ్చి, ఆ తర్వాత తాను కూడా బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. ఈ విషాదకర సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి

➤ మిగతా 2వ పేజిలో..

## రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా
# మరో రెండు ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్ జనసంఘర్షణ**
కాన్పూర్ సెంట్రల్ - మధురై మార్గంలో ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు రైల్వే శాఖ రెండు ప్రత్యేక రైళ్లను నడిపించేందుకు నిర్ణయించింది. సెప్టెంబర్ 2 నుంచి నవంబర్ 28 వరకు ఈ ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని దక్షిణ మధ్య

➤ మిగతా 2వ పేజిలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
30 ఆదివారం, ఆగస్టు 2026

# ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్య

**మొదటిపేజీ తరువాయి..** దర్యాప్తు ప్రారంభించారు. ఆ కుటుంబం అంత తీవ్రమైన నిర్ణయం తీసుకోవడానికి గల అసలు కారణాలు ఏమిటనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. పోలీసుల సమగ్ర విచారణ అనంతరం ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

# రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా మరో రెండు ప్రత్యేక రైళ్లు

**మొదటిపేజీ తరువాయి..** రైల్వే ముఖ్య ప్రజాసంబంధాల అధికారి ఎ. శ్రీధర్ వెల్లడించారు. కాన్పూర్ సెంట్రల్ - మధురై (01925) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 2 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి బుధవారం ఉదయం 8.10 గంటలకు కాన్పూర్‌లో బయలుదేరి శుక్రవారం ఉదయం 7.15 గంటలకు మధురై చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధురై - కాన్పూర్ సెంట్రల్ (01926) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 5 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి శనివారం తెల్లవారుజామున 2.30 గంటలకు మధురైలో బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 4.30 గంటలకు కాన్పూర్ సెంట్రల్ చేరుకుంటుంది. తెలుగు రాష్ట్రాల మీదుగా సాగే ఈ రైళ్లు సిరిపూర్ కాగజ్‌నగర్, రామగుండం, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతాయి. ప్రయాణికుల సౌకర్యార్థం వీటిలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, థర్డ్ ఏసీ ఎకానమీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# మరోసారి విదేశీ పర్యటనకు మోదీ

**మొదటిపేజీ తరువాయి..** పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లోని బిష్కెక్‌లో ప్రధాని పర్యటిస్తారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు వెళ్తున్న ఆయన, షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే 26వ ఎస్‌సీవో శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో భద్రత, ప్రాంతీయ అనుసంధానం, అభివృద్ధి అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను ప్రధాని ప్రస్తావించనున్నారు. అలాగే, పలు సభ్యదేశాల నేతలతో ద్వైపాక్షిక భేటీలు నిర్వహించే అవకాశం ఉంది. మధ్య ఆసియా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు.

# 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

తెలంగాణ శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్క్యులర్ విడుదల చేస్తూ శాసనసభ్యులు, మండలి సభ్యులకు అధికారిక సమాచారం అందించారు. నియమావళి ప్రకారం సభ్యులు లేవనెత్తే ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సభ ప్రారంభానికి ముందే అందజేయాలని అధికారులు కోరారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి సెప్టెంబర్‌లోనే సభ నిర్వహిస్తామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులపై సభలో విస్తృత చర్చకు సిద్ధమని సీఎం ప్రకటించారు. ఈ చర్చల్లో పాల్గొనేందుకు మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి రావలసిందిగా పిలుపునిచ్చారు. వర్షాకాల సమావేశాల నేపథ్యంలో సభలో ప్రతిపక్షాల ప్రశ్నలకు దీటుగా సమాధానాలిచ్చేలా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

# పేపర్ లీకుల నుంచి ప్రైవేటీకరణ వరకు... యువత భవిష్యత్తు ఎవరి కోసం

**-జెన్-జీని "దిమాగీ నక్సల్స్"గా ముద్ర వేయడం మోదీ అసహనానికి నిదర్శనం**

**-కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువత సమస్యలపై సమాధానం చెప్పాలి**

**-తూర్కయాంజాలో ఘనంగా ఎఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా 18వ మహాసభ**

**-ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**





**ఉప్పల్ :**
పేపర్ లీకులు,పరీక్షల రద్దు, నియామకాల్లో జాప్యం, నిరుద్యోగం వంటి సమస్యలతో లక్షలాది మంది విద్యార్థులు, యువత తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్న జెన్–జీ యువతను "దిమాగీ నక్సల్స్"గా ముద్ర వేయడం మోదీ అసహనానికి నిదర్శనమని, యువతపై కపట ప్రేమ కాదు... ఉపాధి, విద్య, హక్కులు కల్పించే విధానాలే కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తీవ్రంగా ఖండించారు. తూర్కయాంజాలోని అరుణా కన్వెన్షన్ హాల్లో ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా 18వ మహాసభ ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు తగిలి మధు అధ్యక్షతన జరిగింది.మహాసభల ముందు యువజన ప్రదర్శన, జెండాలు చేతబూని, విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై పోరాడుదామని, ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలు ఇస్తూ ప్రదర్శన జరిగింది. మహాసభల సూచికంగా యువజన సంఘ జెండాను రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న, తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్న జెన్–జీ యువతను ఉద్దేశిస్తూ ఇటీవల ఆగస్టు 15న ఎర్రకోట స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రసంగంలో "దిమాగీ నక్సల్స్"గా చిత్రీకరించే ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యోగాలు ఎక్కడ? నాణ్యమైన విద్య ఎక్కడ? పేపర్ లీకులకు బాధ్యత ఎవరిది? యువతకు సమగ్ర విధాన నిధులు ఎందుకు విడుదల చేయడం లేదు? అని యువత ప్రశ్నిస్తే సమాధానాలు ఇవ్వాల్సిన పాలకులు, వారిపై ముద్రలు వేయడం ప్రజాస్వామ్యానికి అవమానమని వారు అన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలు, విద్య--ఉపాధి రంగాలపై పెరుగుతున్న కార్పొరేట్ ఆధిపత్యం యువత ఆశయాలను దెబ్బతీస్తున్నాయన్నారు . మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేయాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోకూడదన్నారు. ఈ పరిస్థితుల్లో యువతను ఐక్యం చేసి, విద్య--ఉపాధి--సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయడం ఎఐవైఎఫ్ తీసుకుందన్నారు. అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని, యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.అదే విధంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఉపాధి, విద్య, వైద్యం, సామాజిక భద్రతను యువత హక్కులుగా అమలు చేయాలని ఈ మహాసభ డిమాండ్ చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు పేపర్ లీకులకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియామకాలను వేగవంతం చేసి ప్రతి ఖాళీకి స్పష్టమైన నియామక క్యాలెండర్, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, స్థానిక వనరుల ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండా, సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. "శాంతి,అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం" అనే ఏఐవైఎఫ్ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాలన్నారు.ఈ మహాసభలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పానుగంటి పర్వతాలు, ఓరుగంటి యాదయ్య, సామిడి శేఖర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కార్యదర్శి పి. శివ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వంశీ వర్ధన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకటేష్, అరుణ్ గౌడ్, వీరేష్, మధుకర్, మధు, శివరాల సూర్యం, నవీన్ గౌడ్, శివ, త్రినాయ్,యాగ్ని, అర్జున్ చారీ, గణేష్, భాను, వంశీ, శ్రీకాంత్, వీరన్న, అనామల్ల శ్రీకాంత్, నవీన్, కార్తీక్, కిరణ్, శోభన్ లతో పాటు 100మంది కార్యకర్తలు పాల్గొన్నారు.






# నీట్ పరీక్షకు ఒకరోజు ముందు విషాదం

**విషం తాగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని**

హైదరాబాద్
నీట్ పీజి పరీక్షకు ఒకరో.జు ముందు నగరంలో విషాదం చోటుచేసుకుంది. నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో విషాద ఘటన జరిగింది. నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అపరాజిత హాస్టల్‌లో ఉంటూ నీట్ పీజీకి ప్రిపేర్ అవుతున్న యువతి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఆదివారం నీట్ పీజీ పరీక్ష అనగా.. మనస్తాపంతో కర్నూలుకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని యశ్విత ప్రాణాలు తీసుకుంది. గత ఆరు నెలలుగా యువతి హైదరాబాద్‌లో ఉంటూ 'నీట్ పీజీ' పరీక్షకు ప్రిపేర్ అవుతోంది. మృతురాలు కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఒక్కగానొక్క కూతురు మృతితో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరీక్షల మానసిక ఒత్తిడే యువతి ఆత్మహత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.

# "థాంక్యూ ఇండియా": నేపాల్ ప్రెసిడెంట్ ప్రశంసలు

- నేపాల్‌కు భారత్ అభయం: ఆపద్బాంధవుడిగా నిలిచిన 'ఫస్ట్ రెస్పాండర్'
- సరిహద్దులు దాటిన మానవత్వం: హిమాలయ దేశానికి భారత్ భారీ సహాయం, నేపాల్ ప్రణామం
- విపత్తులోనూ చెక్కుచెదరని పొరుగు మైత్రి: నేపాల్ వరదల్లో భారత్ ప్రాణరక్షణ హెలికాప్టర్లు, నిత్యావసరాలు
- రాష్ట్రపతి ముర్ముకు నేపాల్ ప్రెసిడెంట్ బిగ్ థాంక్స్: "సహాయం మరిచిపోలేనిది"





(కొండి శ్రావణ్ స్పెషల్ కరస్పాండెంట్ హైదరాబాద్)

**హిమాలయాల్లో ప్రకృతి విపత్తు -- నేపాల్‌కు ఎనలేని కష్టం**



హిమాలయ సనువుల్లో ఒక్కసారిగా సంభవించిన ఆకస్మిక వరదలు నేపాల్ దేశాన్ని వణికించాయి. ఊహించని విపత్తు దాటికి వందలాది ఇళ్లు కొట్టుకుపోయి, శతాబ్దాల చరిత్ర కలిగిన రహదారులు, వంతెనలు బురదమయమయ్యాయి. శోకసంద్రంలో మునిగిపోయిన నేపాల్‌కు ఏమి చేయాలో తోచని పరిస్థితి ఏర్పడింది.

**తక్షణమే స్పందించిన భారత్ - ఆపద్బాంధవుడిలా ముందడుగు**

విపత్తు సంభవించిన కొన్ని గంటల్లోనే భారత్ తన మానవత్వాన్ని చాటుకుంది. "పొరుగువారికి ప్రాధాన్యం" అనే సూత్రానికి కట్టుబడి, ప్రపంచంలోని ఏ ఇతర దేశం స్పందించేలోపే భారత్ అత్యవసర సహాయ సామగ్రితో రవాణా విమానాలను కాఠ్‌మాండ్‌కు తరలించింది.

**నేపాల్ ప్రెసిడెంట్ భావోద్వేగ ట్వీట్: "థాంక్యూ ఇండియా"**

భారత ప్రభుత్వం స్పందించిన తీరుపై నేపాల్ ప్రెసిడెంట్ రామ్ చంద్ర పౌడెల్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, "ఈ కష్టసమయంలో భారత్ అందించిన ఉదారమైన మద్దతు, సంఘీభావం ఎప్పటికీ మరిచిపోలేము" అని పేర్కొన్నారు.

**భారతీయుల మృతిపై నేపాల్ సంతాపం**

ఆగస్టు 26న సంభవించిన ఈ ఘోర దుర్ఘటనలో పలువురు భారతీయ యాత్రికులు కూడా ప్రాణాలు కోల్పోవడంపై నేపాల్ ప్రెసిడెంట్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వానికి, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తమ దేశం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఇరు దేశాల ప్రజల నష్టం ఒక్కటేనని తెలిపారు.

**రంగంలోకి భారత వైమానిక దళం - విమానాల్లో సహాయ సామాగ్రి**

భారత వైమానిక దళానికి చెందిన జ-130జీ, జ-17 విమానాల ద్వారా టన్నుల కొద్దీ సహాయ సామగ్రి నేపాల్ చేరుకుంది. తాత్కాలిక నివాస గుడారాలు, కంబళ్ళు, ఆహార పొట్లాలు, తాగునీరు, ప్రాణరక్షణ మందులతో పాటు విద్యుత్ రహిత ప్రాంతాల కోసం సోలార్ దీపాలను భారత్ వెంటనే సరఫరా చేసింది.

**మెడికల్ టీమ్‌లు, టన్నెల్ రెస్క్యూ స్పెషలిస్ట్‌ల రంగప్రవేశం**

కేవలం సహాయ సామగ్రినే కాకుండా, వైద్య బృందాలను, పారామెడికల్ సిబ్బందిని, క్లిష్టమైన సొరంగాల్లో చిక్కుకున్న వారిని రక్షించే ప్రత్యేక టన్నెల్ రెస్క్యూ నిపుణులను కూడా భారత్ పంపించింది. రవాణా పునరుద్ధరణకు బెయిలీ బ్రిడ్జిలను సైతం సమకూర్చింది.

**గ్లోబల్ లీడర్‌గా మారిన 'ఫస్ట్ రెస్పాండర్' భారత్**

ప్రపంచంలో ఎక్కడైనా సరే, ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లో ప్రకృతి విపత్తులు ఎదురైతే మొదట వాలిపోయే ఆపద్బాంధవుడి పాత్రను భారత్ మరోసారి నిరూపించుకుంది. గతంలో నేపాల్ భూకంపం వేళ నిర్వహించిన 'ఆపరేషన్ మైత్రి', మయన్మార్, శ్రీలంకల్లో తుఫాను సహాయక చర్యల్లో కూడా భారత్ ఇదే రకమైన ఉదారతను చాటుకుంది.

**సాంస్కృతిక, చారిత్రక బంధానికి సాక్ష్యం**

భారత్ - నేపాల్ దేశాల మధ్య సంబంధం కేవలం సరిహద్దులకు పరిమితమైనది కాదు. ఇది "రోటీ-బేటీ" (ఆహారం, రక్తసంబంధం) బంధం. నేపాల్‌లో కష్టం వస్తే భారత్‌లో గుండె కోత అనుభవించడం, భారత్‌లో కష్టం వస్తే నేపాల్ కలవరపడటం శతాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయం.

**ప్రపంచ వేదికపై విశ్వగురువు మానవీయ ముఖం**


అగ్రరాజ్యాలు కూడా సహాయం కోసం ప్రణాళికలు రచిస్తున్న సమయంలోనే, భారత్ వేగంగా క్షేత్రస్థాయికి చేరుకుని ప్రాణాలు కాపాడే చర్యలను ప్రారంభించింది. ఇది అంతర్జాతీయ సమాజంలో భారతదేశ విశాల హృదయాన్ని, నాయకత్వ పటిమను మరోసారి ఆవిష్కరించింది.

**కష్టాల్లో తోడుండే చెలిమే నిజమైన బంధం**

విపత్తులు వచ్చినప్పుడు సరిహద్దుల రాజకీయాలు పక్కనబెట్టి, తోటి మానవులను కాపాడుకోవడమే అతిపెద్ద ధర్మం అని భారత్ ప్రపంచానికి చాటిచెప్పింది. నేపాల్ అధ్యక్షుడు తెలిపిన "థాంక్యూ ఇండియా" అన్న పదాలు కేవలం కృతజ్ఞతలు మాత్రమే కావు, అది భారత్ ఆర్జించిన నమ్మకం, ప్రేమకు ప్రతీక.

# గోవింద నామస్మరణంతో మార్మోగిన శ్రీవారి గిరులు

- శ్రావణ శనివారం సందర్భంగా తెలంగాణ తిరుమలకు పోటెత్తిన భక్తులు..
- వర్షయాగంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త పోచారం శ్రీనివాస్‌రెడ్డి







బీర్కూర్,/ ఆగస్టు 29/(జన సంఘర్షణ)

గోవింద నామస్మరణతో బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానం శ్రీవారి గిరులు మార్మోగిపోయాయి. శ్రావణ శనివారం సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు హైదరాబాద్, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. "గోవిందా.. గోవిందా.. ఏడుకొండలవాడా.. వెంకటరమణ గోవిందా" అంటూ భక్తులు చేసిన నామస్మరణతో ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. పలువురు భక్తులు కాలినడకన కొండను చేరుకోగా, మరికొందరు ప్రత్యేక వాహనాల్లో కొండపైకి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

**పచ్చని పంటల కోసం వర్షయాగం**

ఈ సందర్భంగా తెలంగాణ తిరుమల దేవస్థానం ఆలయ ధర్మకర్తలు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శంభురెడ్డి ఆధ్వర్యంలో వర్షయాగం నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థిస్తూ యాగాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు...**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బాన్సువాడ నుంచి కొండ వరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడిచేలా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషి చేశారు. కొండ దిగువ నుంచి ఆలయానికి చేరుకునేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు సేవలు అందించారు. మహిళా స్వచ్ఛంద సేవకులు సైతం భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ సేవలందించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు"**

భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో బీర్కూర్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకలను క్రమబద్ధీకరించారు.

**తిమ్మాపూర్ యువత సేవలు అభినందనీయం**

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ అప్పారావు, బీర్కూర్ తాండ సర్పంచ్ దేవిసింగ్, ఆలయ కమిటీ సభ్యులు నరసరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువత కొండపైనే ఉండి భక్తులకు సేవలందిస్తూ, స్వామివారి దర్శనం సులభంగా జరిగేలా చేసిన సేవలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. శ్రావణ శనివారం సందర్భంగా తెలంగాణ తిరుమలకు తరలివచ్చిన భక్తులు శ్రీనివాసుని దర్శించుకుని, తమ కుటుంబాలను చల్లగా చూడాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. భక్తుల గోవింద నామస్మరణతో శ్రీవారి గిరులు భక్తిభావంతో పులకించిపోయాయి.

# తాడ్కోల్ చౌరస్తాలో రోడ్డు విస్తరణ పనులు షురూ!"

- చిన్నారి మృతి ఘటనతో కదిలిన యంత్రాంగం..
- ఆక్రమణల తొలగింపుతో రహదారి వెడల్పు

బాన్సువాడ, ఆగస్టు 29 (జనసంఘర్షణ):




బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తా వద్ద చిన్నారి మృతి చెందిన ఘటన నేపథ్యంలో యంత్రాంగం స్పందించింది. ప్రమాదాల నివారణకు చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ, భద్రతా చర్యలకు శ్రీకారం చుట్టింది. ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆధ్వర్యంలో శనివారం రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. చౌరస్తా మలుపులో రోడ్డుకు ఆనుకుని ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం, రోడ్డు డివైడర్, అక్రమ షెడ్లు, తోపుడు బండ్లు, ఫ్లెక్సీ బోర్డులు వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా అడ్డుగా మారుతున్నట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా పాఠశాలల ప్రారంభ, ముగింపు వేళల్లో విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు పరిశీలనలో తేలింది. దీంతో జేసీబీల సహాయంతో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు, ఇతర అడ్డంకులను తొలగించే పనులు చేపట్టారు. రోడ్డుకు సమీపంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహాన్ని వెనుకవైపునకు తరలించి పునఃప్రతిష్ఠించే ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే చౌరస్తా మధ్యలో ఉన్న డివైడర్‌ను తొలగించి రహదారిని మరింత వెడల్పు చేస్తున్నారు.

**భద్రతకు ప్రత్యేక చర్యలు...**

చౌరస్తా వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రహదారిపై వాహనదారులకు స్పష్టమైన దృశ్యమానత ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత ప్రాతిపదికన రహదారి భద్రతా చర్యలు చేపడతామని ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు తెలిపారు. బాన్సువాడ పట్టణంలో రహదారులకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను దశలవారీగా తొలగించి, అవసరమైన ప్రాంతాల్లో రోడ్లను విస్తరించే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# భిక్షగాడికి రాఖీ కట్టిన యువతికి ఊహించని కానుక..!

- డబ్బు కంటే బంధానికే విలువ ఉందని చాటిచెప్పిన ఘటన..
- సోదరిగా భావించిన యువతికి విలువైన సెల్‌ఫోన్ బహుమతి

హైదరాబాద్,/ ఆగస్టు 29 /(జన సంఘర్షణ):





రాఖీ పండుగ సందర్భంగా చోటుచేసుకున్న ఓ మానవీయ ఘటన అందరి హృదయాలను కదిలించింది. రక్త సంబంధం లేకపోయినా ఆత్మీయతకు కొదవ లేదని, డబ్బు కంటే మానవ బంధాలకే విలువ ఎక్కువని చాటిచెప్పిన ఈ ఘటన ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. రాఖీ పండుగ సందర్భంగా ఓ భిక్షాటన చేసే వ్యక్తి చేతిలో రాఖీ పట్టుకుని కళాశాల సమీపంలోని కాలిబాటపై నడుచుకుంటూ వెళ్లాడు. అటుగా వెళ్తున్న విద్యార్థినులను తనకు రాఖీ కట్టాలని ఆప్యాయంగా కోరాడు. అయితే చినిగిన దుస్తులు, పెరిగిన గడ్డంతో ఉన్న అతడిని చూసి చాలామంది విద్యార్థినులు భయంతో ముందుకు వెళ్లిపోయారు. అయితే ఓ విద్యార్థిని మాత్రం అతడిని సోదరుడిగా భావించి వెనక్కి తిరిగి వచ్చింది. ఆ వ్యక్తికి రాఖీ కట్టి సోదరభావాన్ని చాటుకుంది. రాఖీ కట్టిన అనంతరం ఆమె అక్కడి నుంచి వెళ్లబోతుండగా, ఆ వ్యక్తి చిరునవ్వుతో "అమ్మా.. చెల్లెమ్మా.. ఇటు రా" అంటూ పిలిచాడు. ఆమె దగ్గరకు వెళ్లగానే తన వద్ద ఉన్న బ్యాగ్ నుంచి ఓ కొత్త సెల్‌ఫోన్ బాక్స్‌ను తీసి ఆమె చేతిలో పెట్టాడు. రాఖీ కట్టిన తన సోదరికి అన్నగా అందిస్తున్న కానుకగా దానిని స్వీకరించాలని కోరాడు. ఊహించని బహుమతి చూసి ఆ విద్యార్థిని కాసేపు మాటలు రాక మౌనంగా ఉండిపోయింది. అనంతరం అతడి ఆప్యాయతను అర్థం చేసుకుని సెల్‌ఫోన్‌ను స్వీకరించింది. ఆ సమయంలో భిక్షగాడి ముఖంలో కనిపించిన ఆనందం, ఆ విద్యార్థిని కళ్లలో కనిపించిన భావోద్వేగం అక్కడున్న వారిని కదిలించాయి.

**బంధం ఉంటే చాలు.. డబ్బు అవసరం లేదు!**

ఈ ఘటన ఒక గొప్ప సందేశాన్ని అందించింది. బంధాలకు ఆస్తులు, అంతస్తులు, డబ్బు అవసరం లేదని.. స్వచ్ఛమైన మనసు, ఆప్యాయత ఉంటే చాలని నిరూపించింది. తాను భిక్షాటన చేస్తూ జీవిస్తున్నప్పటికీ, తనను సోదరుడిగా భావించి రాఖీ కట్టిన యువతికి తన స్థాయికి మించి విలువైన కానుకను అందించిన ఆ వ్యక్తి మానవత్వం అందరికీ ఆదర్శంగా నిలిచింది. రాఖీ అంటే కేవలం దారం కాదని...అది ఆప్యాయత, నమ్మకం, సోదరభావానికి ప్రతీక అని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది. మనిషి విలువ అతని స్థితిలో కాదు.. అతని మనసులో ఉంటుందని చాటిచెప్పిన ఈ మానవీయ ఘటన పలువురి కళ్లలో కన్నీళ్లు తెప్పించింది.

# ఆర్థిక సహాయం అందచేత

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు, డైలాగు చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్.

ఆగస్టు 29 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం చౌట్లపల్లి గ్రామానికి చెందిన కొంటురి భూమయ్య ఆర్థిక సమస్యతో ఆత్మహత్య చేసుకున్నారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ నాగరాజు పోచయ్య, కృష్ణ, లక్ష్మయ్య, గణేష్, విట్టల్, నాగయ్య, ఎగొండ ,ధర్మారం పోచయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
ఆదివారం
30 ఆగస్టు 2026

# ఇల్లందులో పోలీసుల వేట: గంజాయి సేవిస్తున్న ఐదుగురు పట్టివేత

- గంజాయితో దొరికితే డీ-అడిక్షన్ సెంటర్‌కే: ఇల్లందు పోలీసుల సంచలన చర్యలు
- యువత భవిష్యత్‌తో ఆటలొద్దు: గంజాయి ముఠాలపై ఎస్పీ రోహిత్ రాజ్ విప్లవాత్మక అడుగులు
- గంజాయి తాగుతూ చిక్కారు.. వైద్య పరీక్షల అనంతరం పునరావాస కేంద్రానికి తరలింపు
- మాదకద్రవ్య రహిత ఇల్లందు లక్ష్యం: డీఎస్పీ వెంకన్న బాబు నేతృత్వంలో ప్రత్యేక తనిఖీలు




(జన సంఘర్షణ ఆగస్టు 29 ఇల్లందు )

**ఇల్లందులో పోలీసుల స్పెషల్ డ్రైవ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఆదేశాల మేరకు ఇల్లందు పట్టణం, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల అరికట్టేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ప్రాంతీయంగా గంజాయి సేవనాన్ని సంపూర్ణంగా రూపుమాపడమే లక్ష్యంగా ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు పర్యవేక్షణలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

**గంజాయి సేవిస్తూ పట్టుబడిన ఐదుగురు**

పోలీసుల తనిఖీల సమయంలో పలు రహస్య ప్రదేశాల్లో అక్రమంగా గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు గుర్తించి తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకున్న వెంటనే చట్టపరమైన నిబంధనలను అనుసరించి స్థానిక ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు తరలించారు.

**వైద్య పరీక్షల్లో గంజాయి వినియోగం ఖరారు**

వైద్యులు నిర్వహించిన సమగ్ర పరీక్షల్లో ఆ ఐదుగురు వ్యక్తులు గంజాయి సేవించినట్లు స్పష్టంగా నిర్ధారణ అయింది. కేవలం కేసు నమోదుకే పరిమితం కాకుండా, వ్యసనపరులలో మార్పు తీసుకురావడానికి ఇల్లందు సీఐ టి.సురేష్ నేతృత్వంలోని పోలీసు బృందం వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించింది.

**దుష్పరిణామాలపై కౌన్సెలింగ్, డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు**

గంజాయి వంటి మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, కుటుంబాలపై పడే ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వ్యసనం నుండి పూర్తిగా బయటపడేసేందుకు వారిని డీ-అడిక్షన్ (పునరావాస) సెంటర్‌కు పంపించే చర్యలు చేపట్టారు.

**తల్లిదండ్రులు, యువతకు పోలీసుల హెచ్చరిక**

ఈ సందర్భంగా ఇల్లందు సీఐ టి.సురేష్ మాట్లాడుతూ.. యువత క్షణికానందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు కంటకనిపెడుతూ, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

**అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు**

గంజాయి విక్రయించినా, అక్రమంగా రవాణా చేసినా లేదా సేవించినా చట్టప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని సీఐ హెచ్చరించారు. జిల్లాను డ్రగ్స్ రహిత ప్రాంతంగా మార్చేందుకు ఎస్పీ మార్గదర్శకత్వంలో తమ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

**సమగ్ర సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపు**

పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా సేవనానికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

**తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది**

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం పోలీసు శాఖ చేపడుతున్న ప్రతీ చర్యకు ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల కార్యక్రమంలో ఇల్లందు ఎస్ఐ ఉమ, హెచ్‌సీ లాల్ సింగ్, రవి కుమార్, సలీం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి డీసీసీ ఎంపికపై టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌తో భేటీ

- ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులతో డాక్టర్ రియాజ్ సమావేశం..
- డీసీసీ ఎంపికపై కీలక చర్చ

సంగారెడ్డి, ఆగస్టు 29 (జనసంఘర్షణ):



సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడి ఎంపిక అంశంపై టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌తో డాక్టర్ రియాజ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, టీపీసీసీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, నెరెళ్ల శారద పాల్గొన్నారు. సంగారెడ్డి డీసీసీ ఎంపికకు సంబంధించి ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, నాయకులు--కార్యకర్తల అభిప్రాయాలు తదితర అంశాలపై డాక్టర్ రియాజ్ పరిశీలకులకు వివరించినట్లు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసేందుకు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా పార్టీ అధిష్ఠానం సూచనలు, పరిశీలకుల అభిప్రాయాలు, స్థానిక నాయకత్వ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# పోచారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- అర్హులైన ఒక్కరి ఓటు హక్కు కూడా కోల్పోకుండా చూడాలి: పోచారం శ్రీనివాసరెడ్డి

పోచారం/, ఆగస్టు 29 /(జనసంఘర్షణ):



బాన్సువాడ గ్రామీణ మండలం తన స్వగ్రామమైన పోచారంలో శనివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆయన స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.


**ఓటు హక్కు విషయంలో అప్రమత్తంగా ఉండాలి**

అనంతరం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ నోటీసులపై అధికారులను పోచారం శ్రీనివాసరెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ఒక్కరి ఓటు హక్కు కూడా కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. అర్హులైన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, నోటీసుల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు ఉండేలా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డీవో రవీందర్‌రెడ్డి, బాన్సువాడ గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చందూర్ రెడ్డి సంఘం భవన నిర్మాణానికి రూ.30 లక్షల బిల్లు అందజేత

- పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం..
- నిధుల మంజూరుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు

చందూర్/, ఆగస్టు 29 /(జనసంఘర్షణ):



చందూర్ మోటాడి రెడ్డి సంఘం భవన నిర్మాణానికి గతంలో మంజూరైన రూ.30 లక్షల నిధులకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా సంఘం ప్రతినిధులు స్వీకరించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. రెడ్డి సంఘం భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేసిన కృషిని సంఘం ప్రతినిధులు కొనియాడారు. సంఘం అభివృద్ధికి సహకరించి నిధులు సమకూర్చినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. రెడ్డి సంఘం భవన నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించడంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఆయన సహకారంతో సంఘం భవన నిర్మాణ పనులు మరింత ముందుకు సాగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కొత్తల సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ కర్ణం సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ లావణ్య రామ్‌రెడ్డి, రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సంఘం తరఫున మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

- దోమకొండలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ హాజరు

కామారెడ్డి జిల్లా, ఆగస్టు 29 (జనసంఘర్షణ):



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులతో పాటు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు చేరుతాయని తెలిపారు. ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మండల అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్, వివిధ కాంగ్రెస్ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామస్థులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వర్ష యాగం

- పుష్కలంగా వర్షాలు కురిసి తెలంగాణ పచ్చని పంటలతో కళకళలాడాలి: పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బీర్కూర్,/ ఆగస్టు 29/ (జనసంఘర్షణ)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పుష్కలంగా వర్షాలు కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ తెలంగాణ తిరుమల దేవస్థానంలో శ్రావణమాస శనివారం సందర్భంగా వర్ష యాగాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న తెలంగాణ తిరుమల దేవస్థానంలో ఆలయ ధర్మకర్త, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, ఆయన సోదరుడు శంభిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ష యాగంలో వారు భక్తిశ్రద్ధలతో పాల్గొని యాగం పరిపూర్ణం కావడానికి సహకరించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని శ్రీనివాసుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

**భక్తిశ్రద్ధలతో యాగం.....**

వేద పండితులు అభిలాష్, నందు కిషోర్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య వర్ష యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాగశాలలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు, వేద పండితులు, భక్తుల సమక్షంలో వర్ష యాగం ఘనంగా ముగిసింది.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత



రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు రావాలని సూచించారు.ఐదు కిలోమీటర్ల రన్నింగ్ లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసిన క్రీడాకారులు క్రీడాభిమానులలో స్ఫూర్తిని నిప్పారని చెప్పారు.జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా శనివారం రోజున మెదక్ జిల్లా కేంద్రంలోని వెల్ కం బోర్డు చౌరస్తా నుండి ధ్యాన్ చంద్ చౌరస్తా వరకు పురుషులకు ఐదు కిలోమీటర్ల రన్నింగ్, మెదక్ కొత్త బస్టాండ్ నుండి ధ్యాన్ చంద్ చౌరస్తా వరకు బాలికలకు రెండు కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. మన మెదక్ జిల్లాలో జాతీయ క్రీడ దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.క్రీడాకారుల విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి రాణిస్తున్నారని అభినందయని క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడ లభిస్తాయని విశ్వాసం తెలిపారు.అనంతరం ధ్యాన్ చంద్ చౌరస్తా వద్ద ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ అహ్మద్ , స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ శివ,డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ మహేష్, ,పాల్గొని ధ్యాన్చంద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, సమష్టి తత్వం పెంపొందించడమే లక్ష్యంగా పురుషులకు ఐదు కిలోమీటర్ల, బాలికలకు రెండు కిలోమీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదగా మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు,మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమైక్య కార్యదర్శి నాగరాజు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆనందం ఫుట్ బాల్ కోచ్ వినయ్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# పోతంగల్ మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా పి.ప్రతాప్.. ప్రధాన కార్యదర్శిగా బి.ప్రియాంక..
- ఏకగ్రీవంగా ఎంపిక

పోతంగల్, /ఆగస్టు 29/ (జనసంఘర్షణ):




పోతంగల్ మండల స్థాయి పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సమావేశమై యూనియన్ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. యూనియన్ అధ్యక్షుడిగా పి.ప్రతాప్, ఉపాధ్యక్షుడిగా కె.వెంకటేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బి.ప్రియాంక, కోశాధికారిగా ఎ.రాజు, గౌరవ అధ్యక్షుడిగా యం.క్యాకప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికతో పంచాయతీ కార్యదర్శుల్లో ఉత్సాహం నెలకొంది. యూనియన్ సభ్యుల సమస్యలను సమష్టిగా పరిష్కరించేందుకు, ఉద్యోగుల హక్కులు, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని నూతన కార్యవర్గం నిర్ణయించినట్లు తెలిపారు. పంచాయతీల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కార్యదర్శుల పాత్రను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పి.ప్రతాప్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పంచాయతీ కార్యదర్శులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్‌లోని ప్రతి సభ్యుడి సమస్యను తన సమస్యగా భావించి, అందరి సహకారంతో పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, సమన్వయంతో యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి బి.ప్రియాంక మాట్లాడుతూ..మహిళా ఉద్యోగులు సహా యూనియన్‌లోని ప్రతి సభ్యుడి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నూతన కార్యవర్గం అందరి సహకారంతో సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సహచర ఉద్యోగులు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగాల్ని ఇప్పిస్తానని నిరుద్యోగుల వద్ద కోట్ల రూపాయలు దండుకున్న భద్రాచలం ఎమ్మెల్యే పిఏ

- కఠినంగా శిక్షించాలి బాధితులకు న్యాయం చేయాలి
- ఎమ్మెల్యే పి ఏ కళ్యాణ్ నీ విచారిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయి.
- నేరస్తుని విచారించి అసలు కారకులు ఎవరో తేల్చాలి.
- సిపిఐఎంల్ మాస్ లైన్ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం ఆగష్టు 29(జనసంఘర్షణ ):

భద్రాచలం పట్టణంలో అశోక్ నగర్ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐఎంల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేచ్చేల రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ..మణుగూరు, బూర్గంపాడు, అశ్వాపురం, పినపాక మండలాలలో 80 మంది. తదితర చోట్ల నుండి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి రిక్షా వారి దగ్గర నుండి మధ్యతరగతి కుటుంబాల్ని వదిలిపెట్టకుండా వసూళ్లకు పాల్పడ్డాడని ఆయన అన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో 10 లక్షల నుండి 30 లక్షల వరకు నిరుద్యోగుల్ని మోసగించి దాదాపు పది కోట్లు వరకు అక్రమంగా వసూలు చేసిన భద్రాచలం ఎమ్మెల్యే పిఏ కళ్యాణ్ పట్టణంలో చర్చనీయంగా ఉందని ఆయన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆ మోసకారుడుని ఇప్పటికి అరెస్టు చేయకపోవడం పట్టణ ప్రజల్లో భయా ఆందోళనలకు ఆవేదనలకు గురిచేస్తుందని ఆయన అన్నారు. అనుమానాలకు తావిస్తుందని గతంలో ఇసుక ర్యాంపుల అనుమతుల విషయంలో కూడా కుంభకోణం జరిగినట్లు వచ్చిన వార్తలు మరవకముందే ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ కోట్ల రూపాయలు నిరుద్యోగుల నుండి వసూలు చేయడం నమ్మించడం ఏ బలం, అండతో జరిగిందో పరిశీలించాల్సిన విషయాలు ఉన్నాయని అన్నారు. వీటికి సంబంధించి సంబంధిత అధికారులు పోలీసులు నిర్ధారించి భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని కఠినంగా చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని సిపిఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐఎంల్ మాస్ లైన్ కేచ్చుల కల్పన, దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు

- భారీగా నిధుల మంజూరు.. మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట
- తిరుమలాపూర్‌లో ఎస్ఆర్ఐ సర్వే పరిశీలించిన ఎమ్మార్వో సందీప్
- గ్రామంలో సర్వే ప్రక్రియను పర్యవేక్షించిన రెవెన్యూ అధికారులు.. ప్రజలకు పలు సూచనలు

ఎల్లారెడ్డి, /ఆగస్టు 29/ (జనసంఘర్షణ):

ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం రూ.100 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ నిధులతో నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నిధుల మంజూరుతో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు ఊతం లభించడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయడంపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తిరుమలాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఎస్సారే సర్వే ప్రక్రియను శనివారం ఎమ్మార్వో సందీప్ పరిశీలించారు. గ్రామంలో అధికారులు చేపడుతున్న సర్వే వివరాలను పరిశీలించి, ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఎమ్మార్వో సూచించారు. సర్వే సందర్భంగా ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, సూచనలను కూడా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదు కావడంతో పాటు, అనర్హుల వివరాలను గుర్తించే విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి సహకరించి తమ వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో



పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలో సర్వే నిర్వహణ తీరును ఎమ్మార్వో పరిశీలించడంతో ప్రజలకు కూడా ప్రక్రియపై అవగాహన కలిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయి సైదవ, ఉప సర్పంచ్ సంజీవ్, ఎమ్మార్వో సందీప్, ఆర్ఐ విజయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, ఎల్ఓ శ్రీదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమలాపూర్‌లో ఎస్ఆర్ఐ సర్వే పరిశీలించిన ఎమ్మార్వో సందీప్

- గ్రామంలో సర్వే ప్రక్రియను పర్యవేక్షించిన రెవెన్యూ అధికారులు..
- ప్రజలకు పలు సూచనలు

తిరుమలాపూర్,/ ఆగస్టు 29/ (జనసంఘర్షణ):




తిరుమలాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఎస్సారే సర్వే ప్రక్రియను శనివారం ఎమ్మార్వో సందీప్ పరిశీలించారు. గ్రామంలో అధికారులు చేపడుతున్న సర్వే వివరాలను పరిశీలించి, ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఎమ్మార్వో సూచించారు. సర్వే సందర్భంగా ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, సూచనలను కూడా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదు కావడంతో పాటు, అనర్హుల వివరాలను గుర్తించే విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి సహకరించి తమ వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలో సర్వే నిర్వహణ తీరును ఎమ్మార్వో పరిశీలించడంతో ప్రజలకు కూడా ప్రక్రియపై అవగాహన కలిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయి సైదవ, ఉప సర్పంచ్ సంజీవ్, ఎమ్మార్వో సందీప్, ఆర్ఐ విజయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, ఎల్ఓ శ్రీదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో ఆయేషా ఫాతిమా బాబి జన్మదిన వేడుకలు

- వికలాంగులకు చేయూత.. ఆసుపత్రి రోగులకు పండ్లు, బెడ్ ప్యాకెట్ల పంపిణీ

బోధన్ /ఆగస్టు 29/ (జనసంఘర్షణ):





మాజీ ఎమ్మెల్యే షకీల్ అన్న సతీమణి ఆయేషా ఫాతిమా బాబి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా జరుపుకుంటూ నిరుపేదలు, వికలాంగులు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు సహాయం అందించారు. ఈ సందర్భంగా వికలాంగులకు చేయూతగా చేతి పెన్షన్ అందజేశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు పండ్లు, బెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. సమాజంలో ఆపన్నులకు అండగా నిలవడం, అవసరమైన వారికి సహాయం చేయడం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయేషా ఫాతిమా బాబికి కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల దగా పాలన

- కెటిఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుండి 8 వరకు బిఆర్ యస్ పార్టీ నిరసన కార్యక్రమాలు.
- బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు,
- కొ కన్వీనర్ ఐనవోలు పవన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగష్టు 29(జనసంఘర్షణ):



చర్ల మండలంలో విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 గ్యారంటీలు 420 హామీలు అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో హామీలు నెరవేర్చుతాము అని చెప్పిన ప్రభుత్వం 1,000 రోజులు అయినా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదు. అంతే కాకుండా కెసిఆర్ బీద ప్రజలకు కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ్ లక్ష్మి, షాదిముబారాక్, కెసిఆర్ కిట్టు,రైతు భీమా పథకాలను నిలిపివేయడం వాటిని వెంటనే అమలు చేయాలని ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రతీ సంవత్సరం రైతు భరోసా, కౌలు రైతులకు 15 వేలు, ఆసరా పెన్షన్లు 4 వేలు వికలాంగులకు 6 వేలు, 500 లకే గ్యాస్,తులం బంగారం, ప్రతీ మహిళకు 2500 రూపాయలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్, నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీలు, విద్యార్థులకు ఫ్రీ ఇంటర్ నెట్, పోటీ పరీక్షలకు ఫీజులు రద్దు, ప్రతీ ఆటోడ్రైవలకు 12 వేలు,వ్యవసాయ కూలీలకు 12 వేలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలాలు, జర్నలిస్టులకు 1,00 కోట్లులతో సంక్షేమ నిధి అనేక హామీలు ఇచ్చి అమలు చేయని,ఈ ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు సర్పంచులు వార్డు మెంబర్లలు కెసిఆర్ అభిమానులు ఈ 7 రోజులు ప్రతీ రోజు నిరసనలు ధర్నాలు గ్యారంటీ కార్డులు పంపిణీ చేయడం, కాంగ్రెస్ ప్రభుత్వం దగాకోరు పరిపాలన గురించి అవినీతి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి 10 వ తేదీన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిజేయాలి.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన తాటి

- పరామర్శలు.. నివాళులు.. ఆర్థిక సాయం.. యువతకు వాలీబాల్‌ల పంపిణీ
- అశ్వారావుపేట: మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు
- ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పర్యటించి ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు.
- అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.
- కష్టాల్లో ఉన్న పలువురికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.
- అలాగే కేశప్పగూడెం గ్రామంలోని యువతకు వాలీబాల్‌లను పంపిణీ చేశారు





జన సంఘర్షణ 29-8-2029 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వారావుపేట మండలం కేశప్పగూడెం గ్రామానికి చెందిన మల్లం నాగరాజు ఈ నెల 16న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కేశప్పగూడెం గ్రామంలోని యువకులకు వాలీబాల్‌లను పంపిణీ చేశారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. మామిళ్లవారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లేటు శింగలదేవి పెద్దసత్యనారాయణ సతీమణి వెంకటరమణని తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నారాయణపురం గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు పులగడప చిలగారావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న తాటి వెంకటేశ్వర్లు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే గ్రామానికి చెందిన నులకని శ్రీనివాసరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. డబ్బాతోగు గ్రామంలో ఇటీవల మృతి చెందిన సోడియం వీరభద్రం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. గుమ్మడవల్లి గ్రామంలో షేక్ నాసర్ వాలి గారి సతీమణి ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న తాటి వెంకటేశ్వర్లు ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో తాటి వెంకటేశ్వర్లు ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, అవసరమైన సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శలతో పాటు ఆర్థిక సాయం అందిస్తూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ తన సేవా కార్యక్రమాలను కొనసాగించారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని చంద్రమోహన్, మాజీ జెడ్పిటిసి అంకితం మల్లికార్జున రావు మాజీ సర్పంచ్ పొట్ట రాజులు జుజ్జారపు శ్రీరామ్మూర్తి, గుడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ, ఆరేపల్లి గోవింద్, శెట్టిపల్లి రఘురాం తగరం జగన్నాథం జుజ్జూర్పు రాంబాబు నార్లపాటి చిన్నబ్బాయి, తగరం హరి ,డాక్టర్ ముస్తఫా, కోర్రి రాజులు, కొర్రి సత్యనారాయణ, తాండ్ర యుగేందర్, బొల్లికొండ చెన్నారావు పానుగంటి లక్ష్మణరావు కొనకళ్ళ శ్రీనివాస్, జుజ్జురి సత్యనారాయణ కోర్స ప్రతాప్, ఉప్పాల రత్నాకర్, పొన్నం బాబురావు, చిన్న సత్యనారాయణ యాసం శ్రీను, మోటూరి చిలుకా రావు కాటూరి రాంబాబు పుల్లారావు, ఎస్.కె రెహమాన్ సోమ్లా, లకావత్ వెంకటేష్ పొట్ట రాము, తాటి వెంకప్ప తాటి వీరబాబు నాగమహేశ్వరరావు, ఈ జక్కుల రాంబాబు, పార్టీ సర్పంచ్ అభ్యర్థి నారం అనురాధ, వార్డు సభ్యురాలు కనకమ్మ, తోడేం అనురాధ, జక్కుల నాగమణి, అల్లం సీతారాములు, కౌవులూరి నరేష్, కాటూరి నాగు, యాదిరాజు దుర్గారావు, జక్కుల సందీప్, శానంపూడి వెంకన్నబాబు, జక్కుల సుధీర్, పల్లెల వెంకన్న, ఇట్టా సందీప్, కోట సింహాచలం, అల్లం ఎల్లయ్య, మారుతి కృష్ణ, పులగడప దుర్గారావు, మాజీ సర్పంచ్ ప్రసాద్, వీర్రాజు, సోడే కన్నమ్మ మాజీ సర్పంచ్ మద్దిని కొండయ్య, సూరిబాబు సీతా దేవి, పొదిలి మనోహర్, యువకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తెలుగును కాపాడుకోవడం మనందరి బాధ్యత

- త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి.
- తెలుగు భాషా వికాసానికి సాంకేతికత తోడవ్వాలి.
- భాషా వ్యాప్తికి తెలుగు వర్సిటీ కృషి అభినందనీయం.
- మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారానికి టీవీ శ్రీనివాస్ అర్హులు.
- పురస్కార ప్రదానోత్సవంలో త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి.



హైదరాబాద్ సిటీ ప్రతినిధి నాగుల అంజిబాబు, ఆగస్టు 29, (జన సంఘర్షణ):

తెలుగు భాషా వికాసానికి సాంకేతికత తోడవ్వాలని, అలాగే స్వచ్ఛమైన తెలుగును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి సూచించారు. నాంపల్లిలోని ఆడిటోరియంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర అసోసియేషన్, పూణె సలహాదారు టి.వి. శ్రీనివాస్ కు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తొలుత అందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు తనకు అసెంబ్లీలో పరిచయమని, ఎవరి గురించైనా ఎదుటి వాళ్లు చెప్పినప్పుడు చాలా గొప్పగా ఉంటుందని, అటువంటి వంటి వ్యక్తి వెంకట కృష్ణారావు అన్నారు.









**వర్సిటీ ప్రత్యేక కార్యక్రమాలు అభినందనీయం**

తెలుగు యూనివర్సిటీ, తెలుగు భాష విషయంలో వర్సిటీ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. కేవలం భాష మాత్రమే కాకుండా, సంస్కృతీ సంప్రదాయాలు, నృత్యాలు, డప్పుల కార్యక్రమాలతో మిగతా వర్సిటీల కన్నా ప్రత్యేకత చాటుతోందని కొనియాడారు. గతంలో ఉన్న గవర్నర్ నార్త్ ఈస్ట్ లో ఉన్న కల్చరల్ అసోసియేషన్లను తీసుకొచ్చి ఇక్కడ వాటి ఎదుగుదలకు కృషి చేశారని గుర్తు చేశారు. మిగతా దేశాలు, రాష్ట్రాలు, ప్రాంతాల్లో కూడా తెలుగు భాష వ్యాప్తికి కృషి వర్సిటీ కృషి అభినందనీయమని తెలిపారు. అలాగే టి.వి. శ్రీనివాస్ కు ఈ పురస్కారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అయితే సాంకేతికత వినియోగంలో తెలుగు యూనివర్సిటీ ఇంకా సాధించాల్సిన అవసరం ఉందని ఇంద్రసేనా రెడ్డి సూచించారు. తరగతి భోదన బట్టీపట్టే పద్ధతిలో కాకుండా, అనుభవ పూర్వకంగా ఉండాలన్నారు. ఆ దిశగా వర్సిటీ ఆలోచించాలని అన్నారు.

**ఇంగ్లీషు పదాలు లేని తెలుగుపై పోటీలు**

శ్రీనివాస్ మాటల్లో సిగ్గు, బిడియం వంటి పదాలు ఉన్నాయని, వాస్తవానికి అవన్నీతనకు వర్తిస్తాయని చమత్కరించారు. వారంతా స్పష్టంగా తాను తెలుగులో మాట్లాడలేనని అన్నారు. మొత్తంగా ఆయన ప్రసంగంలో కేవలం 3 పదాలు మాత్రమే ఇంగ్లిషువి ఉన్నాయన్నారు. అది నిజంగా గొప్ప విషయమన్నారు. ఆ రకంగా మాట్లాడాలని పోటీలు కూడా పెట్టాలని సూచించారు. వేరే భాషా పదాలు రాకుండా కొన్ని నిమిషాలు మాట్లాడాలని పోటీలు పెట్టడం వల్ల చాలా లాభం ఉంటుందని పేర్కొన్నారు. ఇంత స్వచ్ఛంగా తెలుగు భాష మాట్లాడతారు కాబట్టే శ్రీనివాస్ ఈ పురస్కారానికి అర్హులు అన్నారు. తనకు భాష మీద ప్రత్యేక అభిమానం ఉన్నప్పటికీ, సబ్జెక్ట్ దగ్గరకు వచ్చేసరికి మిగతా పదాలన్నీ వస్తాయని అన్నారు.

**తెలుగుకు తగ్గిన ప్రాముఖ్యత**

స్వాత్రంత్యం వచ్చిన తర్వాత భాష సంయుక్త రాష్ట్రాలు ఏర్పడితే, అందరూ ఒక్కటిగా ఉంటారని ఆలోచన ఉండేదని, కానీ కొన్ని భాషలను ఆయా రాష్ట్రాలు బలవంతంగా కిల్ చేశాయని తెలిపారు. ఉదాహరణకు ఇక్కడి నుంచి సూరత్, బొంబాయి, పుణా వెళ్లిన వాళ్లు అక్కడ తెలుగు పాఠశాలలు పెట్టుకున్నారని, అలాగే బయట నుంచి వచ్చిన వాళ్లు ఇక్కడ ఆయా భాషల పాఠశాలలు పెట్టుకున్నారని తెలిపారు. ఈరోజు అక్కడున్న స్కూళలో తప్పనిసరిగా లోకల్ భాష నేర్చుకోవాలన్నా ఆంక్షలతో తెలుగుకు ప్రాముఖ్యత తగ్గిందన్నారు. ఒకప్పుడు మా భాష ఉండాలి, మా భాష సంస్కృతి ఉండాలనే ఆలోచన ఉండేదని, ఇప్పుడు అటువంటి ఆలోచన లేదన్నారు.

**ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం అవసరం**

విద్యార్థులకు ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, కేస్ స్టడీస్, ఇండస్ట్రీ ఇంటనెన్సిప్, నూతన విద్యాబోధనలు వంటి నూతన పోకడలను తెలుగు వర్సిటీ అనుకరించాలని సూచించారు. విద్య అంటే సాధారణ డిగ్రీలా కాకుండా, అనుభవ పూర్వకంగా ఉండాలనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చిందన్నారు. డిజిటల్ విద్య అవసరం అని గుర్తించాలన్నారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చెబితే అది 100 శాతం కరెక్ట్ అనే ఆలోచన తప్పు అన్నారు. కొన్ని సార్లు సంతకం రాని వారికి కూడా డాక్టరేట్ ఇస్తామని, అది ఆయనకు ఉన్న ప్రత్యేకమైన క్వాలిటీకి లభించిన గుర్తింపు అన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక పద్మశ్రీ వంటి బిరుదుల కేటాయింపులో కూడా ప్రత్యేక గుర్తింపు ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పురస్కార గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేటి తరానికి, రాబోయే తరానికి తెలుగు భాషా సంస్కృతులను, వాటి మహోన్నత వైభవాన్ని పరిచయం చేస్తున్న సురవరం తెలుగు విశ్వవిద్యాలయానికి అభినందనలు తెలిపారు. తనను పురస్కారానికి ఎంపిక చేసినందుకు అభివాదాలు అన్నారు. తనను తెలుగు మాధ్యమంలోనే చదివించిన తల్లిద్రండులకు, నాన్నమ్మ రుణం తీర్చుకోలేనన్నారు. తమ ఇంట్లో ఎప్పుడూ చక్కటి తెలుగు వాతావరణం ఉండేదని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానంద రావు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా ఏపీ శాసనసభ్యులు డా. మండలి బుద్ధప్రసాద్, తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారులు డా. కె.వి. రమణాచారి పాల్గొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంత రావు స్వాగతోపాన్యాసం చేశారు. డైరెక్టర్ ఆచార్య బి. హెచ్. పద్మప్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# భార్య ఆస్పత్రిలో ఉందని చెప్పినా కనికరం చూపలేదని ఆరోపణ!

- జెప్టో డెలివరీ బాయ్ బైక్ సీజ్ చేసిన ట్రాఫిక్ పోలీసులు..
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలంటూ డిమాండ్!




హైదరాబాద్,/ ఆగస్టు 29 /(జనసంఘర్షణ):

భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని చెప్పి బైక్‌ను వదిలివేయాలని వేడుకున్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు కనికరం చూపకుండా బైక్‌ను సీజ్ చేసి తీసుకెళ్లారని ఓ జెప్టో డెలివరీ బాయ్ ఆరోపించాడు. ఈ ఘటన నగరంలో చర్చనీయాంశంగా మారింది. బాధితుడి కథనం ప్రకారం...ఓ ఆర్డర్‌ను తీసుకోవడానికి వెళ్లిన సమయంలో తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి ఉంచాడు. ఆ సమయంలో ట్రాఫిక్ పోలీసులు బైక్‌ను సీజ్ చేసి తీసుకెళ్లినట్లు తెలిపాడు. తన భార్య ఆస్పత్రిలో ఉందని, అత్యవసరంగా వెళ్లాల్సి ఉందని పోలీసులను వేడుకున్నప్పటికీ బైక్‌ను విడిచిపెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. డెలివరీ ఉద్యోగుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడం అవసరమే అయినప్పటికీ, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారి ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు.


**ఉన్నతాధికారులు స్పందించాలి...**

ఘటనపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి, పోలీసుల వ్యవహారశైలిపై వాస్తవాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈ ఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసుల అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.

# ఎప్పుడైనా బియ్యం తీసుకోవచ్చు.. రేషన్ ఏటీఎం

- 'అన్నపూర్ణ గ్రెయిన్ ఏటీఎం'కు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం శ్రీకారం..
- మూడు నగరాల్లో పైలట్ ప్రాజెక్టు

రాయ్‌పూర్/, ఆగస్టు 29 /: జన సంఘర్షణ,)








రేషన్ సరుకుల పంపిణీలో సరికొత్త విధానానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రేషన్ దుకాణాల వద్ద నిర్దిష్ట సమయాల్లోనే బియ్యం తీసుకోవాల్సిన అవసరం లేకుండా, ఏటీఎం తరహా యంత్రం ద్వారా ఎప్పుడైనా రేషన్ బియ్యం పొందే విధంగా 'అన్నపూర్ణ గ్రెయిన్ ఏటీఎం' పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని మూడు ప్రధాన నగరాలైన రాయ్‌పూర్, దుర్గ్, బిలాస్‌పూర్ ప్రాంతాల్లో ఈ విధానాన్ని ప్రారంభించినట్లు ప్రభుత్వం తెలిపింది. లబ్ధిదారులు తమ రేషన్ అర్హతకు అనుగుణంగా ఏటీఎం తరహా యంత్రం ద్వారా బియ్యం పొందేలా ఈ వ్యవస్థను రూపొందించారు.

**రేషన్ పంపిణీలో సాంకేతికత..!!!**

కొత్త విధానంతో రేషన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు లబ్ధిదారులకు మరింత సౌకర్యం కలగనుంది. రేషన్ దుకాణాల వద్ద వేచి ఉండే సమయం తగ్గడంతో పాటు, లబ్ధిదారులకు అనుకూలమైన సమయంలో బియ్యం తీసుకునే అవకాశం ఏర్పడనుంది. పైలట్ ప్రాజెక్టు ఫలితాలను పరిశీలించిన అనంతరం ఈ విధానాన్ని మరిన్ని ప్రాంతాలకు విస్తరించే అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. రేషన్ పంపిణీ వ్యవస్థలో సాంకేతికతను వినియోగించి ప్రజలకు వేగవంతమైన, సులభమైన సేవలు అందించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# జనసంద్రమైన నందగోకుల్. రహదారి కోసం కదం తొక్కిన ప్రజలు..

- పద్మక్క పాదయాత్రకు భారీ స్పందన.
- కదం తొక్కిన గ్రామ ప్రజలు.. ఎటు చూసినా జనసందోహమే
- భారీ జనస్పందనతో ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (జన సంఘర్షణ)

రహదారి నిర్మాణం కోసం పద్మా దేవేందర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు అనూహ్య రీతిలో భారీ జనస్పందన లభించింది. నందగోకుల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మేము సైతం అంటూ భారీగా పాల్గొనడంతో నందగోకుల్ నుంచి చెల్మెడ కమాన్ వరకు పాదయాత్ర మార్గం జనసందోహంగా మారింది. ఎటు చుసిన ప్రజాహోరు అడుగడుగునా ప్రజలే.. నినాదాలతో మార్మోగిన రహదారే. రోడ్డు సమస్య పరిష్కారం కోసం ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చిన తీరు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తికి అద్దం పట్టిందని నాయకులు పేర్కొన్నారు. పాదయాత్రకు వచ్చిన భారీ జనస్పందనతో రహదారి నిర్మాణం కోసం ప్రజల్లో ఉన్న ఆకాంక్ష, ఆగ్రహం స్పష్టంగా వ్యక్తమైందని అంటున్నారు. సంవత్సరాలపాటు రహదారి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. రహదారి నిర్మాణం కోసం ప్రజలు ఇంత భారీగా స్వచ్ఛందంగా తరలివచ్చి తమ సమస్యను ప్రభుత్వానికి తెలియజేస్తున్నారని చెప్పారు. ఇంతటి జనస్పందన చూసైనా ప్రభుత్వం, అధికారులు కళ్లు తెరవాలని ఆమె సూచించారు. ప్రజల సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని.. ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పద్మా దేవేందర్‌రెడ్డి తేల్చిచెప్పారు. పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యకర్తలు నృత్యాలు చేస్తూ ముందుకు సాగడంతో పాదయాత్రలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. "జై కేసీఆర్.. జై హరీష్‌రావు.. జై కేటీఆర్.. జై పద్మక్క" అంటూ చేసిన నినాదాలతో పాదయాత్ర మార్గం మార్మోగింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, మహిళలు, యువకులు స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. రోడ్డు కావాలిరోడ్డు నిర్మించాలని ప్రజల సమస్యలు పరిష్కరించాలి" అంటూ నినదిస్తూ పద్మా దేవేందర్‌రెడ్డితో కలిసి కదం తొక్కారు. నందగోకుల్--చెల్మెడ కమాన్ రహదారి నిర్మాణం కోసం సాగిన పాదయాత్రలో కనిపించిన భారీ జనసందోహం ఈ ప్రాంత ప్రజల సమస్య తీవ్రతను చాటిచెప్పింది. నాయకులు, కార్యకర్తలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పాదయాత్రకు విశేష ప్రాధాన్యం ఏర్పడింది ఉత్సాహంగా కదం తొక్కిన కార్యకర్తలు.. స్వచ్ఛందంగా సంఘీభావం తెలిపిన గ్రామ ప్రజలతో నందగోకుల్ పాదయాత్ర జనసంద్రంగా మారింది. ఈ భారీ జనస్పందనతో ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# శామీర్‌పేటలో గంజాయి చాక్లెట్ల కలకలం!!

- 5,298 ప్యాకెట్లు స్వాధీనం.. పాన్‌షాప్ నిర్వాహకుడి అరెస్ట్ !

హైదరాబాద్/, ఆగస్టు 29/ (జనసంఘర్షణ):



హైదరాబాద్ శివార్లలో గంజాయి కలిపిన చాక్లెట్ల అక్రమ విక్రయాల వ్యవహారం వెలుగులోకి రావడం కలకలం రేపింది. శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంకుంటలో పాన్‌షాప్ నిర్వహిస్తున్న వ్యక్తి మత్తు పదార్థాలతో కూడిన చాక్లెట్లను రహస్యంగా విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో 5,298 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. వీటి మొత్తం బరువు సుమారు 25 కిలోలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి బిహార్‌కు చెందిన బైద్నాథ్ (29)ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతని భార్య పూజా కుమారి కూడా ఈ అక్రమ విక్రయాల్లో భాగస్వామిగా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**యువతను లక్ష్యంగా చేసుకున్నారా?**

సాధారణ చాక్లెట్ల మాదిరిగా కనిపించేలా గంజాయి కలిపిన మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారా? వీటిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఈ అక్రమ దందా వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


**అక్రమ మత్తు దందాపై ఉక్కుపాదం!**

మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాన్‌షాపులు, ఇతర వ్యాపార కేంద్రాల్లో అనుమానాస్పదంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# పద్మాదేవేందర్ రెడ్డి హయాంలోనే రామాయంపేట సర్వనాశనం

- ఇప్పుడు పాదయాత్రల పేరుతో ప్రజలను మోసం చేయడం ఆపాలి.
- ప్రజలకు క్షమాపణ చెప్పి పాదయాత్రలు చేయాలి.
- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29(జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట ఉమ్మడి మండలంలో జెడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా పదవులు నిర్వహించిన పద్మాదేవేందర్ రెడ్డి హయాంలోనే రామాయంపేట ప్రాంతం అభివృద్ధికి దూరమై సర్వనాశనమైందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడుతూ రాగి రాములు మాట్లాడుతూ... పద్మాదేవేందర్ రెడ్డి సుమారు ఐదేళ్లు జెడ్పీటీసీగా, దాదాపు ఐదేళ్లు ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా కీలక పదవుల్లో కొనసాగారని, ఇంతకాలం అధికారంలో ఉన్నప్పటికీ రామాయంపేటకు జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. "ఒక్క మంచి రోడ్డు వేయలేకపోయారు. కనీసం మురుగు కాలువలు కూడా నిర్మించలేకపోయారు. ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉండి రామాయంపేటకు మీరు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలి" అని రాగి రాములు ప్రశ్నించారు. రూ.13 కోట్ల రోడ్ల నిధులు వచ్చినా పనులు ఎందుకు పూర్తి చేయలేదు? చల్మడ రోడ్డు, రాంపూర్ రోడ్డు తదితర రోడ్ల అభివృద్ధికి సంబంధించిన సుమారు రూ.13 కోట్ల నిధులు పద్మాదేవేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే మంజూరయ్యాయని రాగి రాములు తెలిపారు. అయితే నిధులు మంజూరైన తర్వాత కూడా సుమారు రెండేళ్లపాటు ఆమెనే ఎమ్మెల్యేగా కొనసాగారని, అయినప్పటికీ ఆ రోడ్ల పనులు ఎందుకు పూర్తి కాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "మీ హయాంలోనే నిధులు వచ్చాయి. మీరే ఎమ్మెల్యేగా ఉన్నారు. మరి పనులు ఎందుకు పూర్తి కాలేదు? ఇప్పుడు పాదయాత్రలు చేస్తూ ప్రజల ముందు కొత్తగా కన్నీళ్లు పెట్టుకోవడం ఎందుకు?" అని రాగి రాములు నిలదీశారు. పాదయాత్రలు కాదు... ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ప్రజల సమస్యలపై పాదయాత్రలు చేయడం మంచిదేనని, కానీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదో ముందుగా సమాధానం చెప్పాలని రాగి రాములు అన్నారు. రామాయంపేటను నాశనం చేసింది ఎవరో ప్రజలకు తెలుసు. ఇప్పుడు పాదయాత్రల పేరుతో ప్రజల దగ్గరకు వెళ్లి కల్లబొల్లి మాటలు చెప్పి మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు. నిజంగా ప్రజలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే కేవలం రాంపూర్ లేదా ఒకటి రెండు గ్రామాల్లో పాదయాత్రలు చేయకుండా మెదక్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలను కలవాలని సవాల్ చేశారు. "నా వల్ల కాలేదు. నేను చేయలేకపోయాను. నా హయాంలో పనులు పూర్తి కాలేదు" అని ప్రజల ముందు నిజాయితీగా అంగీకరించి క్షమాపణ చెప్పాలని రాగి రాములు డిమాండ్ చేశారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై కూడా సమాధానం చెప్పాలి. రామాయంపేట మాత్రమే కాకుండా మెదక్ నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలు గత పాలనలో అభివృద్ధికి దూరమయ్యాయని రాగి రాములు విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ఎన్నికలు లేదా రాజకీయ పరిస్థితులు వచ్చినప్పుడు మాత్రమే ప్రజల వద్దకు వెళ్లి హామీలు ఇవ్వడం సరికాదన్నారు. ప్రజలకు కావాల్సింది పాదయాత్రలు కాదు. శాశ్వత పరిష్కారాలు. మాటలు కాదు. అభివృద్ధి. హామీలు కాదు. పనులు. రామాయంపేట రోడ్లను వెంటనే బాగు చేయాలి. రామాయంపేట ఉమ్మడి మండలంలోని అధ్వానంగా మారిన అన్ని ప్రధాన రహదారులను ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని రాగి రాములు డిమాండ్ చేశారు. చల్మడ రోడ్డు, రాంపూర్ రోడ్డు తదితర రోడ్ల పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి పనులను పూర్తి చేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ తరఫున మా డిమాండ్ ఒక్కటే రామాయంపేట ఉమ్మడి మండలంలోని రోడ్లన్నింటినీ వెంటనే బాగు చేయాలి. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించాలి. ప్రజలను ఇకపై అబద్ధపు హామీలతో రాజకీయ పాదయాత్రలతో మభ్యపెట్టడం సాధ్యం కాదని రాగి రాములు అన్నారు. రామాయంపేట ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. ఎవరు అధికారంలో ఉన్నారు. ఎవరు ఏం చేశారు. ఎవరు చేయలేదు అనే విషయాలపై ప్రజలకు పూర్తి అవగాహన ఉంది. ఇకపై మాటలు కాదు. పనులు చేసి చూపించాలి అని రాగి రాములు స్పష్టం చేశారు.

# జిల్లా కాంగ్రెస్‌లో భద్రు నాయక్‌కు కీలక బాధ్యతలు!

- డీసీసీ సెక్రటరీగా నియామకంతో అభిమానుల్లో ఉత్సాహం.. ఘనంగా సన్మానం

కారేపల్లి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) సెక్రటరీగా ధారావత్ భద్రు నాయక్ నియమితులైన సందర్భంగా ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు లభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ధారావత్ భద్రు నాయక్‌కు జిల్లా కాంగ్రెస్‌లో బాధ్యతలు అప్పగించడం పట్ల నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, నాయకులు-కార్యకర్తలతో కలిసిమెలిసి పనిచేసే విధానం, ప్రజా సమస్యలపై స్పందించే తత్వాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భద్రు నాయక్‌కు డీసీసీ సెక్రటరీ పదవి దక్కడం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో కీలక ముందడుగు అని అన్నారు. జిల్లా స్థాయిలో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజా సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు అండగా నిలవాలని అన్నారు. భద్రు నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్‌లో బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సహకారంతో తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. భద్రు నాయక్‌కు డీసీసీ సెక్రటరీ పదవి లభించడంతో ఆయన అభిమానులు, అనుచరుల్లో ఉత్సాహం నెలకొంది. రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వాంకుడోత్ సక్రు, జర్పల ధోని నాయక్, ధరావత్ మునిరామ్, మహమ్మద్ నజీర్, గుగులోత్ వీరన్న, అంజయ్య దొర, సందీప్, శ్రీనివాస్, ధరావత్ రమేష్, మాజీ 9వ వార్డు నెంబర్ స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ధారావత్ భద్రు నాయక్‌ను శాలువాలతో సత్కరించి, స్వీట్లు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శిరసు వంచి నమస్కారాలు.

- రోడ్డు పూర్తయ్యే వరకు ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తాం.
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా నిజాంపేట మండలం నందగోకుల్-చెల్మెడ కమాన్ రహదారి కోసం చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాదయాత్రకు భారీగా తరలివచ్చి మద్దతు తెలిపిన ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలకు, రైతులకు, మహిళలకు, యువతకు, విద్యార్థులకు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్య కోసం నిర్వహించిన పాదయాత్రకు ఇంతటి భారీ స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్య తీవ్రతను ఈ పాదయాత్ర ప్రభుత్వానికి మరోసారి తెలియజేసిందన్నారు. నందగోకుల్--చెల్మెడ కమాన్ రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజల కోసం చేపట్టిన ఈ పోరాటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదు. రోడ్డు పూర్తయ్యే వరకు మా పోరాటం కొనసాగుతుంది. ప్రజల అండతో అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం" అని అన్నారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఐక్యతే ఈ ఉద్యమానికి బలమని, రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు అందరూ ఇదే ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## లింగంపల్లిలో ఎస్ఐఆర్ అనమాలిస్ నోటీసుల పరిష్కారం

- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఎమ్మార్వో

కామారెడ్డి జిల్లా ఆగస్టు 29 (జన సంఘర్షణ) ప్రతినిధి





సదాశివనగర్ మండల్ లింగంపల్లి గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా వచ్చిన 167 అనమాలిస్ నోటీసులపై శనివారం తహసిల్దార్ సత్యనారాయణ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించారు. లింగంపల్లి గ్రామంలో మొత్తం డ్రాఫ్ట్ ఓట్ల సంఖ్య 1111. అనమాలిస్ నోటీసులు అందుకున్న వారి సంఖ్య 167. ఇందులో ఈరోజు క్లియర్ చేసినవి 142. మిగిలిన నోటీసులు 25 గా ఉన్నట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 25 అనమాలిస్ నోటీసుల ను కూడా అతి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించబడతాయని అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు నమోదు కావడంతోపాటు ఓటరు జాబితాలో ఉన్నా తప్పులను సరి చేసుకునేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ గ్రామ సర్పంచ్ టీకేయ్యాల లావణ్య రమేష్ ఉపసర్పంచ్ ఎడ్ల గంగారం పాలకవర్గ సభ్యులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది బి ఎల్ ఓ నవీన్ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మల్లవ్వ కుటుంబానికి బీజేపీ నాయకుడు శశాంక్ పరామర్శ

కోటగిరి, ఆగస్టు 29 (జనసంఘర్షణ):



కోటగిరి మండలం ఎత్తొండ గ్రామ మాజీ సర్పంచ్ మీసల్‌వార్ మల్లవ్వ అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సుంకిని గ్రామంలోని మల్లవ్వ నివాసానికి వెళ్లిన శశాంక్, మల్లవ్వ మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మల్లవ్వ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి బీజేపీ నాయకుడు శశాంక్ ఆర్థిక చేయూత

- **చింతల గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత**

కోటగిరి,/ ఆగస్టు 29/ (జనసంఘర్షణ):





కోటగిరి మండలం ఎత్తొండ గ్రామానికి చెందిన చింతల గంగాధర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. గంగాధర్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన శశాంక్, కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గంగాధర్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆపద సమయంలో కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు ఆర్థిక చేయూత అందించిన కోనేరు శశాంక్‌ను స్థానికులు అభినందించారు.

## అక్రమ పీడీఎస్ బియ్యం పట్టివేత

- **300 బస్తాల్లో 7.5 టన్నుల బియ్యం స్వాధీనం.. అక్రమ రవాణాపై అధికారుల దర్యాప్తు**

నిజామాబాద్, ఆగస్టు 29 (జనసంఘర్షణ):



పేదలకు ప్రభుత్వం అందించాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఒకటవ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతం నుంచి పాపులర్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా బియ్యం తరలిస్తుండగా అధికారులు గుర్తించినట్లు సమాచారం. 25 కిలోల బరువున్న 300 బస్తాలను అధికారులు పట్టుకున్నట్లు తెలిసింది. మొత్తం సుమారు 7,500 కిలోల (7.5 టన్నుల) పీడీఎస్ బియ్యం ఉన్నట్లు సమాచారం. బియ్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడికి తరలిస్తున్నారు? ఈ అక్రమ రవాణా వెనుక ఎవరున్నారు? అనే కోణాల్లో అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, తరలించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

అక్రమ పీడీఎస్ బియ్యం రవాణా, నిల్వపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## “టీచర్ చేతులు కట్టేస్తే... విద్యార్థి భవిష్యత్తును ఎవరు తీర్చిదిద్దాలి?”

- **బత్తుల వెంకటేశ్వర్లు గ్రామీణ వైద్యులు**

భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, చర్ల మండలం, ఆగష్టు 29(జనసంఘర్షణ):

**మనోభావాలను గౌరవిద్దాం... అదే సమయంలో క్రమశిక్షణను కూడా కాపాడుదాం!**

**ఒక ఉపాధ్యాయుడి మనసులోని మాట**

“ఏ విద్యార్థినీ... స్కూలుకు ఎందుకు రాలేదని అడగొద్దు! హోంవర్క్ ఎందుకు చేయలేదని నిలదీయవద్దు! మార్కులు తక్కువగా ఎందుకు వచ్చాయని అడగవద్దు! ఎందుకు అల్లరి చేస్తున్నావని మందలించవద్దు! అలా చేస్తే విద్యార్థుల మనోభావాలు దెబ్బతింటాయి!” అని ప్రతి ప్రశ్నకూ ఒకే సమాధానం వస్తే... అయితే ఆ విద్యార్థికి భయం--భక్తి, మంచి--చెడు, తప్పు--ఒప్పు, బాధ్యత--బాధ్యతారాహిత్యం ఎవరు నేర్పాలి? ఉపాధ్యాయుడు విద్యార్థిని ప్రశ్నిస్తే అది వ్యక్తిగత కక్ష కాదు. మందలిస్తే అది ద్వేషం కాదు. హోంవర్క్ అడిగితే అది వేధింపు కాదు. తక్కువ మార్కులు ఎందుకు వచ్చాయని తెలుసుకోవాలనుకుంటే అది అవమానించడం కాదు. అది ఒక ఉపాధ్యాయుడి బాధ్యత. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడు కాదు. టీచర్ అంటే కేవలం పుస్తకంలోని పాఠాన్ని బోర్డుపై రాసి చెప్పేవాడు కాదు. విద్యార్థి ఎలా మాట్లాడాలి? ఎలా ప్రవర్తించాలి? పెద్దలను ఎలా గౌరవించాలి? తోటి విద్యార్థులను ఎలా గౌరవించాలి? తప్పు చేస్తే ఎలా ఒప్పుకోవాలి? విజయం వచ్చినప్పుడు ఎలా వినయంగా ఉండాలి? ఓటమి వచ్చినప్పుడు ఎలా నిలబడాలి? సమాజం పట్ల తన బాధ్యత ఏమిటి? ఇవన్నీ నేర్పే వ్యక్తి ఉపాధ్యాయుడు. అందుకే భారతదేశ జాతీయ విద్యా విధానం-2020 కూడా విద్యను కేవలం పరీక్షలు, మార్కులకే పరిమితం చేయకుండా, విద్యార్థుల సమగ్ర వికాసం, నైతిక విలువలు, బాధ్యత, సహకారం, కరుణ, విమర్శనాత్మక ఆలోచన, జీవన నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. ఉపాధ్యాయులను అభ్యసన ప్రక్రియకు “హృదయం”గా పేర్కొంటోంది. క్రమశిక్షణ అంటే భయపెట్టడం కాదు! ఇక్కడ ఒక విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పాలి. క్రమశిక్షణ పేరుతో కొట్టడం, అవమానించడం, బెదిరించడం, మానసికంగా వేధించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదు. భారతదేశ ఆర్ టీ m Acet, 2009లోని సెక్షన్ 17 ప్రకారం బాలుడిని శారీరకంగా శిక్షించడం, మానసికంగా వేధించడం నిషేధించబడింది. ఉల్లంఘించిన వారికి వర్తించే సర్వీస్ రూల్స్ ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉండవచ్చు. అందువల్ల “భయపెట్టి చదివించడం” కాదు, “బాధ్యత నేర్పి చదివించడం” కావాలి. “శిక్షతో మార్చడం” కాదు, “సరైన మార్గదర్శకత్వంతో మార్చడం” కావాలి. ఇదే ఆధునిక విద్యా విధానం కోరుతున్న మార్పు. అయితే టీచర్ ఏమీ అడగకూడదా? ఖచ్చితంగా అడగాలి. విద్యార్థి వరుసగా పాఠశాలకు రాకపోతే- “ఎందుకు రాలేదు?” అని అడగాలి. కానీ ప్రశ్నించే విధానం ప్రేమతో ఉండాలి. “ఎందుకు రాలేదు? ఏమైనా సమస్య ఉందా?” అని అడగాలి. హోంవర్క్ చేయకపోతే-“ఎందుకు చేయలేదు?” అని తెలుసుకోవాలి. కానీ వెంటనే అవమానించకుండా- “చేయలేకపోవడానికి ఏదైనా కారణం ఉందా? మనం కలిసి పరిష్కరించుకుందాం.” అని చెప్పాలి. మార్కులు తక్కువగా వస్తే-“నీకు ఎందుకు తక్కువ వచ్చాయి?”అని నిందించడం కాదు. “ఏ అంశంలో ఇబ్బంది ఉంది? నీకు ఎలా సహాయం చేయగలం?”అని అడగాలి. ప్రశ్న ఉండాలి... కానీ ప్రశ్నలో ప్రేమ ఉండాలి. క్రమశిక్షణ ఉండాలి... కానీ క్రమశిక్షణలో మానవత్వం ఉండాలి. భయం కాదు... బాధ్యత కావాలి. పాతకాలంలో విద్యార్థులు గురువును చూసి భయపడేవారు. కానీ మనకు కావాల్సింది భయం కాదు-గౌరవం. గురువు వస్తే విద్యార్థి భయంతో నిశ్శబ్దంగా ఉండటం కంటే, “నా గురువు నన్ను తప్పు దారి పట్టనివ్వడు” అనే నమ్మకం కలగాలి. అదే నిజమైన గురు-శిష్య సంబంధం. జాతీయ విద్యా విధానానికి అనుబంధమైన నేషనల్ Curriculum ఫ్రేమ్ వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ -2023 కూడా ఉపాధ్యాయుడు--విద్యార్థి సంబంధం సానుకూలంగా, పోషకంగా ఉండాలని; విద్యార్థి ఆలోచనలు, భావాలను ఉపాధ్యాయుడు గమనించి, వినాలని, ప్రోత్సహించాలని చెబుతోంది. అదే సమయంలో క్రమశిక్షణను భయంపై కాకుండా self-discipline self-regulation మీద నిర్మించాలని సూచిస్తోంది. “టీచర్ ఒక్కడే బాధ్యత వహించాలా?” ఇది కూడా ఆలోచించాల్సిన ప్రశ్న. కాదు. ఒక విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో- తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు, పాఠశాల, సమాజం, మీడియా, డిజిటల్ ప్రపంచం, స్నేహితులు అందరి ప్రభావం ఉంటుంది. పిల్లవాడి చేతిలో మొబైల్ పెట్టి గంటలకొద్దీ చూడనిచ్చి, ఆ తర్వాత “టీచర్ ఎందుకు సరిచేయలేదు?” అని అడగడం సరైంది కాదు. ఇంట్లో ఎలాంటి విలువలు నేర్పుతున్నామో, పాఠశాలలో కూడా వాటికి అనుగుణమైన వాతావరణం ఉండాలి. ఎన్ సి ఎఫ్--2023 స్పష్టంగా కుటుంబాలు-ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తేనే విద్యార్థి సమగ్ర అభివృద్ధికి మంచి ఫలితం వస్తుందని చెబుతోంది. తల్లిదండ్రులారా... ఒకసారి ఆలోచించండి! మీ బిడ్డకు మార్కులు తక్కువ వస్తే టీచర్‌ను నిందించే ముందు- రోజుకు ఎంతసేపు చదువుతున్నాడు? ఎంతసేపు మొబైల్ చూస్తున్నాడు? సరైన నిద్ర తీసుకుంటున్నాడా? పాఠశాలకు క్రమంగా వెళ్తున్నాడా? హోంవర్క్ చేస్తున్నాడా? ఇంట్లో చదువుకునే వాతావరణం ఉందా? పిల్లవాడితో రోజూ మాట్లాడుతున్నారా? అని మీరే మీకు ప్రశ్నలు వేసుకోవాలి. అలాగే టీచర్‌ను కూడా శత్రువుగా చూడకండి. మీ పిల్లవాడిని మీ తర్వాత ఎక్కువ సమయం గమనించే వ్యక్తి ఉపాధ్యాయుడే. అతను/ఆమె మీ బిడ్డలో కనిపించే మార్పులను మీకంటే ముందే గుర్తించే సందర్భాలు ఎన్నో ఉంటాయి. టీచర్లారా... మీ చేతిలో ఒక తరానికి భవిష్యత్తు ఉంది! ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం మాత్రమే కాదు. ఒక తరాన్ని తీర్చిదిద్దే మహత్తర బాధ్యత. మీ ఒక్క మాట విద్యార్థి జీవితాన్ని మార్చగలదు. మీ ఒక్క ప్రోత్సాహం ఒక నిరాశలో ఉన్న బాలుడికి ధైర్యం ఇవ్వగలదు. మీ ఒక్క సానుకూల వ్యాఖ్య ఒక సాధారణ విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయగలదు. అలాగే మీ ఒక్క అవమానకరమైన మాట అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయవచ్చు. అందుకే మందలించాల్సినప్పుడు మందలించండి... కానీ అవమానించకండి. తప్పును చూపించండి... కానీ వ్యక్తిత్వాన్ని కించపరచకండి. నియమాన్ని అమలు చేయండి... కానీ మానవత్వాన్ని కోల్పోవద్దు. “స్వేచ్ఛ”కు కూడా ఒక హద్దు ఉంది విద్యార్థికి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ స్వేచ్ఛ ? ఇష్టారాజ్యం హక్కు ? బాధ్యత లేకపోవడం మనోభావాలు ? తప్పును ప్రశ్నించకూడదనే హక్కు ఒక విద్యార్థి ఇతర విద్యార్థిని వేధిస్తే, తరగతిలో అల్లరి చేస్తే, పాఠశాల నియమాలను ఉల్లంఘిస్తే, ఇతరుల హక్కులను దెబ్బతీస్తే-అది “స్వేచ్ఛ” కాదు. అది బాధ్యతను గుర్తుచేయాల్సిన సందర్భం. ఎన్ సి ఎఫ్ -2023 కూడా



విద్యార్థి ప్రవర్తన వెనుక కారణాలను అర్థం చేసుకోవాలని, అదే సమయంలో స్పష్టమైన నియమాలు ఉండాలని, తప్పు ప్రవర్తనను దృఢంగా కానీ దయతో ఎదుర్కోవాలని సూచిస్తోంది. అసలు మనం ఎలాంటి విద్యార్థిని తయారు చేయాలి కేవలం 100/100 మార్కులు తెచ్చే విద్యార్థినా? కాదు! మనకు కావాల్సింది- జ్ఞానం ఉన్న విద్యార్థి, మానవత్వం ఉన్న విద్యార్థి,పెద్దలను గౌరవించే విద్యార్థి, తోటి వారిని ఆదరించే విద్యార్థి, న్యాయం--అన్యాయం తెలుసుకునే విద్యార్థి, ప్రకృతిని ప్రేమించే విద్యార్థి, దేశాన్ని ప్రేమించే పౌరుడు, ప్రశ్నించే జ్ఞానం ఉన్న వ్యక్తి ,ఆలోచించే మేధస్సు ఉన్న వ్యక్తి ,తప్పును ఎదుర్కొనే ధైర్యం ఉన్న వ్యక్తి. అంటే--మంచి మార్కులు సాధించే విద్యార్థి మాత్రమే కాదు, మంచి మనిషిగా ఎదిగే విద్యార్థి కావాలి. టీచర్-తల్లిదండ్రులు చేతులు కలిపితే.. పిల్లల భవిష్యత్తు కోసం టీచర్‌ను ఒంటరిగా నిలబెట్టకండి. తల్లిదండ్రులు ఇలా చెప్పాలి: “టీచర్ .. మా పిల్లలో తప్పు కనిపిస్తే మాకు చెప్పండి. మేము మీతో కలిసి సరిదిద్దడానికి ప్రయత్నిస్తాం.” టీచర్ కూడా ఇలా చెప్పాలి: “మీ పిల్లవాడి తప్పును మాత్రమే కాదు... అతనిలోని ప్రతిభను కూడా మీకు చెబుతాను.” ఇదే నిజమైన పేరెంట్ -టీచర్ పార్టనర్షిప్ . ముగింపు: “గురువు చేతిలో చాక్ మాత్రమే కాదు... ఒక తరం భవిష్యత్తు ఉంది!” ఒకప్పుడు గురువు చేతిలో చేతికర్ర ఉండేది. నేడు ఆ చేతిలో చాక్ ఉంది.య ఒపు ఆ చేతిలో సాంకేతికత ఉండవచ్చు. కానీ ఏ కాలమైనా- గురువు చేతిలో ఉన్న గొప్ప ఆయుధం మాత్రం “మంచి మాట”. శిక్షతో పిల్లవాడిని మార్చడం సులభమేమో... కానీ ప్రేమతో, విలువలతో, క్రమశిక్షణతో, బాధ్యతతో ఒక వ్యక్తిగా తీర్చిదిద్దడం-అదే అసలైన ఉపాధ్యాయ విజయం. అందుకే...

టీచర్‌ను ప్రశ్నించవద్దని కాదు-టీచర్‌ను ఒంటరిగా వదలవద్దు! విద్యార్థిని భయపెట్టవద్దని కాదు-బాధ్యత లేకుండా వదలవద్దు! మనోభావాలను గౌరవించండి... కానీ తప్పును సమర్థించవద్దు! స్వేచ్ఛ ఇవ్వండి... కానీ విలువలతో కూడిన స్వేచ్ఛ ఇవ్వండి! ఎందుకంటే... పాఠశాల భవనం దేశాన్ని నిర్మించదు... అందులోని ఉపాధ్యాయుడు--తల్లిదండ్రులు--విద్యార్థుల సమిష్టి సంస్కారం దేశాన్ని నిర్మిస్తుంది. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక మంచి విద్యార్థిని తయారు చేస్తాడు. ఒక మంచి విద్యార్థి ఒక మంచి కుటుంబాన్ని; మంచి కుటుంబాలు ఒక మంచి సమాజాన్ని; మంచి సమాజమే ఒక మహోన్నత దేశాన్ని నిర్మిస్తుంది.‘విద్యార్థిని ప్రేమిద్దాం...తప్పును సరిదిద్దుదాం...క్రమశిక్షణను నేర్పుదాం... మంచి పౌరుడిగా తీర్చిదిద్దుదాం!”

**రచన: బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల**

## ప్రాథమిక పాఠశాలలో పాముల కలకలం.. ప్రాణభయంతో విద్యార్థులు

- **గత మూడు నెలలుగా పాముల బెడద**
- **పామును చంపబోయి గ్రామస్తుడికి గాయాలు**
- **పట్టించుకోని ఉపాధ్యాయుడు.. అధికారుల జోక్యానికి డిమాండ్**

పలమనేరు, ఆగస్టు 29(జనసంఘర్షణ): :




పలమనేరు నియోజకవర్గం, గంగవరం మండలం వి.రామాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పాముల సంచారం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. గత మూడు నెలలుగా పాఠశాల ఆవరణలో తరచుగా పాములు కనిపిస్తుండటంతో, చిన్నారులు ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రోజురోజుకూ పాముల బెడద పెరుగుతుండటంతో పిల్లలను బడికి పంపాలంటేనే తల్లిదండ్రులు వణికిపోతున్నారు. తాజాగా పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న ఓ పామును కొట్టేందుకు ప్రయత్నించిన అదే గ్రామానికి చెందిన నాగరాజ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. ఈ ఘటనలో అతడి చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనతో విద్యార్థుల్లో, గ్రామస్తుల్లో ఆందోళన మరింత తీవ్రమైంది. పాముల సమస్యపై గత మూడు నెలలుగా పాఠశాల ఉపాధ్యాయుడికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆయన ఏమాత్రం పట్టించుకోలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. పసిపిల్లల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నందున, విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి, పాముల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పూర్తి స్థాయి భద్రత కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co